# తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

Telugu Literary And Cultural Association

## శరణు శరణు వేంకటెశ

*Vatsala Gabbur*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

శరణు శరణు వేంకటెశ శరణు శరణు శ్రీనివాసా
శరణు శరణు శరణు శరణు......

యేడుకొండల నాధుడా నా యేలికవు నీవేనురా
యేడేడు జన్మల పాపములను హరించి బ్రోచె కృఉపాలుడా... |శరణు|

పాలకుడవు నీవెరా సంహారకుడవు నీవెగదరా
ఆలనా పాలనములన్నియు నీకె చెందినవవును కదరా |శరణు|

మొక్కవోయిన జీవితములను చక్కబరిచే స్వామి నీవెర
మ్రొక్కులను చెల్లించు కొంటిమి అక్కున మము జేర్చుకొనరా ||శరణు||

ఆరుగురు రక్కసుల పాల్పడి ఘొరవెతల నలుగుచుంతిర
అరి భయంకర మధూసూధన శరణు కోరితి దిక్కు నీవెర ||శరణు||

నిన్ను చూడజాలని ఈ కన్నులు నాకేలనయ్యా
కన్నతండ్రి కనూపించర కరుణించర బాలకృఇష్ణా ||శరణు||

చేతులెత్తి మ్రొక్కితినిరా శ్రీధరా మురళీధరా
ఇంతగా బ్రతిమాలుకొనవలెనా స్వాం భక్తవత్సల.... |శరణు|

Post your comments on this article